## గుంటూరుజిల్లాలో కిసాన్‌కాంగ్రెస్ ప్రచారం

గుంటూరుజిల్లా కిసాన్‌కాంగ్రెస్ ప్రచారకదళం వారు అంటె జగన్మోహనరావుగారి (జిల్లారైతుకాంగ్రెస్ అధ్యక్షులు) ఆధిపత్యమున బయలుదేరి రేపల్లె తాలూకా పూర్తిచేసుకొని గుంటూరుతాలూకా ప్రత్తిపాడు, చింతపల్లిపాడు, వల్లెపాడు, వంగిపురం, చేపాడు, మంగళగిరి, కంతేరు గ్రామాదులలో సభలు రైతుబుర్రకథలు జరిపారు. ప్రచారకదళములో బి. సత్యనారాయణరెడ్డి(సహాయకార్యదర్శి)వా॥ వెంకయ్య, (గుం. తా. రై. అధ్యక్షులు) స॥ మధుసూధనరావు (గుం. తా. కాంగ్రెస్ అసెంబ్లి సెక్రెటరి)ము. రామయ్య (కార్యవర్గసభ్యుడు) పా. నరసింహారావు (కార్యవర్గ సభ్యుడు) బుర్రకథవారు బి. నాగేశ్వరరావు, వి. రాఘవయ్య, మొ. నారాయణగారలు పాల్గొన్నారు.

## మంత్రిపదవులు

"కేంద్రంలో అధికారం లభ్యంకానిదే రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రిపదవుల చేపట్టదు. అట్లుచేస్తె తానుసృష్టించిన ప్రతిష్టంభనను కాంగ్రెసేభగ్నంచేసిన ట్లవుతుంది కేంద్రంలో అధికారంలేనిదీ, యుద్ధవ్యవహారంలో భారతదేశాన్ని సంప్రదించలేనిదీ కాంగ్రెస్ మంత్రివర్గాలు రాజీనామాలిచ్చాయి"

—డాక్టర్ పట్టాభి.

## విద్యార్థులు: రాజకీయాలు

స్వాతంత్ర్య సంపాదనే ప్రధానసమస్యగాగల్గి, పశుతుల్యులుగ(గాంధీపదం) ప్రజలు జీవనం వెళ్లబోస్తున్న భారతదేశంలాంటి పతితదేశంలో ఏమాత్రం ఆత్మగౌరవముగల్గిన విద్యార్థియు,రాజకీయాలలో నటుండ వుండజాలడు. భారత విద్యార్థులు దివ్యజాతీయ రాజకీయములలో ప్రవేశించుటనుజూచి, నేను వరితపించను. కాగా 1942 నుండి స్వాతంత్ర్య పోరాటములో విద్యార్థులు నిర్వహించినపాత్ర అభినందనీయమనియే నా విశ్వాసం.

—బెంగుళూరు విద్యార్థికాంగ్రెస్‌సభలో ఆచార్య రంగా.

## అనాధలు

(6-వ పేజి తరువాయి)

అనాధలకుగతి. విధవల, అయుక్తవయస్కుల గృహనిర్మాణోద్యమము సఫలము కావలయునన్న అవి పురపాలకసంఘముల అధీనములో నుంచుట మంచిది.

భారతదేశంలో ఎట్టిజాతి ఉత్తమమైనదో మనము దర్శించవలసియున్నది సుప్రసిద్ధ ఆంగ్లేయకవి జార్జి బెర్నార్డ్‌షా ఒకమంచి పందెపు గుఱ్ఱమునుగాని, గావునిగాని, ఎద్దునుగాని సృష్టించగలుగుట వీలగును మని ఒక ఉత్తమజాతిని సృష్టించడం మానవాతీత అని చెప్పియున్నారు. ఈవిషయములో నేను మానవ శాస్త్రజ్ఞులుగాని, మనముగాని పూర్తిగ అంగీకరింప జాలము. ఉత్తమజాతి సృష్టికి మార్గములు లేకపోలేదుగాని యీకార్యభారము సంపూర్ణమోళీలాపుంది గాక యితరులదిగాదు. మనదేశంలో బుద్ధికౌశలములో బెంగాలీలు, మద్రాసువారిది అగ్రస్థానమని మనకు విదితమయము. మరి పంజాబు ప్రజలన్ననో దేహబంధవదలో వీరికిసమానులులేరు. కావున భారత దేశంలో, ప్రపంచంలో ఏజాతికిని తీసిపోని మానసిక దేహసంపదలతో తులతూగు ఒక ఉత్తమజాతిని సృష్టించగోరిన మానవ శాస్త్రజ్ఞులు, సంఘ శ్రేయోభిలాషులు నిరుములు దిగించి ముందంజవేసి అన్య రాష్ట్ర ప్రజలతో వివాహ సంబంధములు చేసిరేని (Inter-provincial breeding) యింతటి కార్య సాఫల్యమునకు పునాదులు వేసినవారేగాక అన్యులకు మార్గదర్శకు లగుదురుగాక.

హైస్కూలుగ్రేడు ట్రెయిన్డ్
టీచరు కావాలి
వివరాలకు : ప్రెసిడెంటు - పంచాయతీబోర్డు,
పాపిరేడు, దామూరుపోస్టు, వయా నెల్లూరు
షరా: ఉపాధ్యాయునికి వసతిగృహమివ్వబడును.

### కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
### E.P. 19/1945. S.C. 18/1941.

వాది: తుమ్మలపెంట కొండయ్య

ప్రతివాదులు: 1. గొట్టిముక్కల నర్సరాజు, 2. అ. రాఘవరాజు, 3. అ. క్రిష్ణంరాజు

1.2.3 ప్రతివాదులకు

వాది యీ డిక్రిని అమలు జరిగించమనికోరి వారంటుదరఖాస్తు దాఖలుచేసివున్నందున హేతువ నోటీసునిమిత్తం 6-8-45 తేదికి వాయిదావేయబడివున్నది. గనక మీకు ఆక్షేపణవున్నయెడల వాయిదారోజు పుదయం 10 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలసినదిగా తెలియపర్చడమైనది.

కావలి 21-7-45 } పసుమర్తి సత్యనారాయణ డిక్రిహోల్డరు వకీలు.

### కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
### O S. 429/932. E.P. 54/1944.

వాది: అల్లంపాటి పెంచలనారసింహారెడ్డి.

ప్రతివాది: మానుగుంట వెంకయ్య

వాది యీ డిక్రిని అమలుజరిగించమనికోరి వారంటు దరఖాస్తు దాఖలుచేసివున్నందున హేతువ నోటీసునిమిత్తం 21-8-45 తేదికి వాయిదా వేయబడివున్నది గనుక వాయిదారోజు పుదయం 10 గంటలకు కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా తెలియపర్చడమైనది.

కావలి 21-7-45 } పసుమర్తి సత్యనారాయణ, డిక్రిహోల్డరు వకీలు.

### కావలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
### Sc. 147/45

వాది. మద్దిరెడ్డి చంద్రశేఖరారెడ్డి

ప్రతివాది: యేలూరు రంగయ్య

యీ నెంబరున వాది నీ మీద ప్రోనోటు బాకీ దావాచేసినందుకు మీకు దావా నోటీసుకు గాను 10-8-45 తేదికి వాయిదా వేశియున్నది. ఆరోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై మీకు ఆక్షేపణ లున్న తెలుపుకోవలెను.

కావలి 12-7-45 | ఉదారి రామయ్య, బి.ఏ.బి.ఎల్. వాది వకీలు.

### నెల్లూరు జిల్లాకోర్టులో
### అప్పీలు 1944 నె. 351 రు

అప్పీలువాది: Y. K. R. కన్నపరెడ్డి

రెస్పాండెంట్లు: 2. కాకుటూరు లింగారెడ్డి

3. రావిళ్ల లక్ష్మీనరసనాయుడు

4. రావిళ్ల చిన్నైయ్యనాయుడు.

2 3 4 రెస్పాండెంట్లకు నోటీసు.

నెల్లూరు డి.ము. కోర్టువయిల్ E.P. 882-1940 O.S. 207-1928 వారంటు దరఖాస్తుమీద ఆర్డరు పయిన యీఅప్పీలు వాది చేసిన యీ అప్పీలులోని రెస్పాండెంట్లకు నోటీసునిమిత్తం తే 16.8.1945 దికి వాయిదా వేయబడియున్నది. సదరు తారీఖున పగలు 11 గంటలకు రెస్పాండెంట్లు హాజరులయి ఆక్షేపణలున్న తెల్పుకోవలెను.

నెల్లూరు. 16-7-45. యం. వి. సుబ్బారావు, అప్పీలువాది అడ్వకేటు.

### కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో.
### O. S. 350/44.

వాది: కాకుటూరు వెంకటరమణారెడ్డి

ప్రతివాది: 1. కాకుటూరు వెంకారెడ్డి, 6. కామినేని పెదమస్తాను, 7. పంకదారిచిన్నయ్య 8. కామినేని వెంగయ్య.

ఈనెంబరున వాదులు మీ వగైరాలపైన దావాతేనందున మీకు నోటీసునిమిత్తము తే 13-8-45 దికి వాయిదావేశియున్నారు గనుక ఆదినం 10 గంటలకు మీకు ఆక్షేపణలున్న తెల్పుకొనవలయును.

యం. రామస్వామిఅయ్యరు, నాదిస్టేదరు

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్స్
ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

WARDEN

★

మళ్ళీ విజయము పొందినది.

1944 సం॥లో వ్యాపారము అంతకు పూర్వముకన్న మించిపోయినది.

వ్యాపారము చేతికివచ్చినది రు .1,21,57000

వ్యాపారము వొప్పుకొన్నది రు 1,04,77000

ఈ రికార్డు వ్యాపారమువల్ల వార్డన్ కంపెనీని గొప్పకంపెనీలలో చేర్చడమైనది

అధ్యక్షుడు: సర్. చినుభాయి మాధవలాల్ (బారనెట్)

మేనేజింగ్ డైరెక్టరు: ఎస్. హెచ్. తక్కర్‌గారు

ఏజన్సి మేనేజరు: ఎమ్. సుందరంషెట్టిగారు

వార్డన్ ఇన్సురెన్స్ కంపెని లిమిటెడ్.,

"వార్డన్ గృహము" సర్. ఫెరోజిషా మెహతరోడ్డు, బొంబాయి.

| | | | |
|---|---|---|---|
| కె. హనుమంతరావు, ఇన్సుపెక్టరు, రయిలురోడ్డు, నెల్లూరు. | మద్రాసుబ్రాంచి : ఎమ్. రామారావు, B. A. B. L. బ్రాంచిమేనేజరు, 79. AB. శంబుదాసువీధి, జి. టి. మద్రాసు, | ఎస్. హరిమోహన్, బి. ఏ. ఎల్. ఎల్. బి. స్పెషల్ ఏజంటు, నెల్లూరు. | జనరల్ కమర్షల్ ఏజన్సీ స్పెషల్ ఏజంట్లు. సుబేదార్‌పేట, నెల్లూరు. |

Printer, Publisher & Editor: N. V· Rama Naidu, The Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S.I.)